**ప్రజల మాట ప్రగతి బాట**

**బెల్లంపల్లి నియోజకవర్గం**

# కాంగ్రెస్‌కు ఓటేస్తే గోదార్లో ముంచుతరు..

- ఉన్న కరెంటు తీసేస్తరు.. ధరణి రద్దు చేస్తరు
- రైతులను గోస పెడుతరు
- ప్రజలు ఆలోచించి మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపించాలి
- బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య



నెన్నెల : చిత్తాపూర్ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య

నెన్నెల, నవంబర్ 26 : కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి ఓటు వేస్తే, రైతుల బతుకులు ఆగమైతయ్ మనల్ని గోదార్లో ముంచతరు అని బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నెన్నెల మండలంలోని కొత్తూర్, చిన్న వెంకటాపూర్, గంగారం, ఆవుడం, చిత్తాపూర్ గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రైతు పంట కూడా ఎండి పోకుండా ఉండాలనే 24 గంటల కరెంటు బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. అలాంటిది కాంగ్రెస్ నాయకులు మాత్రము రైతులకు 3 గంటల కరెంటు చాలని రైతులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 గంటల కరెంటు తో 10 హెచ్‌పీ మోటర్ నడుస్తుందా అందరు ఒక్కసారి మోటర్లు వేస్తే కరెంటు ఉంటుందా అని ప్రశ్నించారు. ధరణి లాంటి మంచి పోర్టల్ ను రద్దు చేస్తామంటున్నరు. ధరణి రద్దు చేస్తే మరళా పటేల్ పట్వారీ వ్యవస్థ తీసుకువస్తామంటున్నారు.

రైతులారా మీకు 24 గంటల కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా ? లేక పంటలు ఎండి పోయేలా 3 గంటల కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా ? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతుల భూములు పేర్లు రాత్రికి రాత్రే మారి పోతయి.ఎక్కడిక్కడ భూములను కబ్జా చేస్తారు. రైతు బంధు పథకాన్ని ఆపేందుకు కాంగ్రెస్ కుట్ర చేసిందని తెలిపారు. రెండు మూడు రోజుల లో రైతు బంధు వస్తుందని చెప్పారు. మారుమూల గ్రామంలో రైతు బిడ్డగా పుట్టిన నేను ప్రజల అండదండలతో ఎదిగాను. నాలాంటి పేదోడిపై వందల కోట్లు వ్యాపారం చేస్తున్న పారిశ్రామిక వేత్త పోటీ చేస్తున్నాడని పేదోడు కావాలా ఉన్నోడు కావాల అని ప్రజలను అడిగారు. కోట్ల రూపాయల సంచులతో వచ్చి నాయకులను కొంటున్నారని ఒకప్పుడు మంత్రిగా పని చేసినా అభివృద్ధి చేయకుండా ప్రజల సొమ్మును దోచుకున్న సంపదను ఇప్పుడు ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నాడని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు గ్యాస్ ధర భారీగా పెంచి పెరిగిన గ్యాస్ ధరను రూ 400లకే అందిస్తుందన్నారు. ఆసరా పథకం కింద రూ.ఐదు వేల వరకు పెంచనుందన్నారు. మరో సారి అవకాశం ఇవ్వండని మండలాన్ని మరింతా ముందుకు తీసుకుపోతానని చెప్పారు. ఆయన వెంట ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ సింగతి శ్యామల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, ఆత్మ చైర్మన్ సున్నం రాజు, రైతు బంధు సమితి అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ఎంపీటీసీలు తిరుపతి, కమల, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, సర్పంచ్‌లు ఎన్క మల్లయ్య, మేకల శారద, కామేర సుధా, పద్మ, తిరుపతి రెడ్డి, మల్లేశ్, ఎన్క శివ ప్రసాద్, జాడి శంకర్,నాయకులు భీమాగౌడ్, రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పాపయ్య, చీర్ల మొండన్న నారాయణ,కామేర శ్రీనివాస్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రతి ఇంట్లో కేసీఆర్ పథకం : ఎమ్మెల్యే సతీమణి జయతార**

బెల్లంపల్లి, నవంబర్ 25: రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంట్లో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకం ఉంటుందని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సతీమణి జయతార తెలిపారు. బుగ్గ రాజరాజేశ్వ ఆలయ కమిటీ చైర్‌పర్సన్ మాసాడి శ్రీదేవి ఆధ్వర్యంలో శనివారం తాండూర్ మండలం కత్తెర్ల గ్రామానికి చెందిన 60 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నివాసంలో ఆమె వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి ఇంట్లో రెండు, మూడు పథకాలు పొందిన వారున్నారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. మూడవసారి కేసీఆర్, బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాసాడి శ్రీరాములు, మాసాడి నారాయణ, మాజీ సర్పంచ్ మిట్ట వేణుగోపాల్, మాసాడి శివ, ద్వారకాపూర సర్పంచ్ మాసాడి శారద, సత్తయ్య, మాసాడి రామకృష్ణ, ఎల్లాకుల రవి, చంద్రగిరి శ్రీను, ఉపసర్పంచ్ శేఖర్ తదితరులున్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సతీమణి జయతార

**బీఆర్ఎస్ నాయకుల ప్రచారం**

వేమనపల్లి, నవంబర్ 25 : వేమనపల్లి మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ బెల్లంపల్లి అభ్యర్థి దుర్గం చిన్నయ్య కారు గుర్తుకు ఓట్లు వేయాలని కోరుతూ ఇటింటికీ తిరిగి ప్రచారం చేశారు. దుర్గం చిన్నయ్యతోనే నియోజకవర్గం, మండలం మరింత అభివృద్ధి చెందుతుందని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కుబిడె మధుకర్, ఉపసర్పంచు సత్యం, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



వేమనపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**తాండూర్ మండలంలో ప్రచారం..**

తాండూర్, నవంబర్ 24 : మండలంలో చౌటపల్లిలో బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, చౌటపల్లి యువ నాయకుడు ముదాం రఘు, చౌటపల్లి, బోయపల్లి సర్పంచ్‌లు చీమల శంకర్, భీమ సునీత రాజ్‌కుమార్, సీనియర్ నాయకుడు మాసాడి నారాయణ, మిట్ట వేణుగోపాల్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి సబ్బని కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ చౌటపల్లి గ్రా అధ్యక్షుడు చాందా సురేశ్, నాయకులు చాంద శ్రీనివాస్, కాసిపేట గ్రామంలో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తాండూర్‌లో జడ్పీటీసీ సాలిగామ బానయ్య, రైతు బంధు సమితి మండల కన్వీనర్ దత్తాత్రేయరావు, కో ఆప్షన్ సభ్యుడు రహ్మత్‌ఖాన్, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కంపెల చిన్నయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ గౌస్, నాయకులు జావేద్, బీఆర్ఎస్ తాండూర్ టౌన్ అధ్యక్షుడు ముస్కె సాగర్, బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు మంతేన శివకృష్ణ, మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అచ్చలాపూర్‌లో ఏఎంసీ డైరెక్టర్ గట్టు సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, సర్పంచ్ దాగాం శంకరమ్మ, ఉప సర్పంచ్ అడ్వాల సత్యనారాయణ, నాయకులు దాగాం పాపయ్య, మాదారంలో ధరావత్ మంగీలాల్, బోడ సతీశ్, రామగోని మహీదర్‌గౌడ్, సుభాష్, గిరిజన గ్రామాల్లో నర్సాపూర్ ఉప సర్పంచ్ మడావి ప్రభాత్‌రావ్, వార్డు సభ్యుడు ఆత్రం కన్నయ్య, బాబురావ్, గిరిజన నాయకులు తలండి తిరుపతి, టేకం గంగు, తొడసం సోము బీఆర్ఎస్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దుర్గం చిన్నయ్యకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**కాసిపేట మండలంలో..**

కాసిపేట, నవంబర్ 25 : సోమగూడెం భరత్ కాలనీ గ్రామ పంచాయతీలో శనివారం సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలా గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్ మాట్లాడుతూ బెల్లంపల్లిలోనే స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తూ, ఏ ఆపద వచ్చినా మనకు అండగా ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చుంచు మల్లమ్మ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బైరగోని సిద్ధయ్య, వార్డు సభ్యురాలు జాడి ప్రమీలా, నాయకులు కుక్క రాంచందర్, మాడ గోపాల్, ఊరగొండ జ్యోతి, చుంచు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



కాసిపేట : సోమగూడెంలో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న సర్పంచ్ ప్రమీలాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు



తాండూర్: చౌటపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

## బీఆర్ఎస్‌లో చేరిన కన్నెపల్లి సర్పంచ్ దంపతులు



సర్పంచు సురేఖ దంపతును ఆహ్వానిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

కన్నెపల్లి, నవంబర్ 25 : కన్నెపల్లి సర్పంచ్ పుల్లూరి సురేఖ , ఆమె భర్త రాజయ్య తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ చేరగా తిరిగి శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య గెలుపు కోసం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తా

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

కన్నెపల్లి, నవంబర్ 25 : మరోసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శనివారం రాత్రి కన్నెపల్లి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. అనంతరం రోడ్‌షోలో దుర్గం మాట్లాడారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్ గుప్తా,జెడ్పీటీసీ సత్యనారాయణ, ఎంపీటీసీ నెండుగూరి భారతి, సర్పంచు పుల్లూరి సురేఖ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

వేమనపల్లి, నవంబర్ 25 : మండలంలోని నీల్వాయి, కేతనపల్లి,కల్మలపేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం మండల పంచాయతీ అధికారి, సెక్టార్ అధికారి శ్రీపతి బాపురావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ సిబ్బందికి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ రోజు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద టెంటర్లు, తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పీడబ్ల్యూడీ ఓటర్ల కోసం వీల్‌చైర్‌లు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

**తాండూర్‌లో..**

తాండూర్, నవంబర్ 25 : తాండూర్, కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ శనివారం పర్యవేక్షించారు. తాండూర్ హైస్కూల్ లోని మూడు పోలింగ్ కేంద్రాలు, ఉర్దూ హైస్కూల్ లో రెండు పోలింగ్ కేంద్రాలు, ఎంపీయూపీఎస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ కేంద్రాలను, కొత్తపల్లి గ్రామ పంచాయతీ లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని, ఓటర్లు, సిబ్బందికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం తాండూర్ గ్రామ పంచాయతీ నర్సరీ సందర్శించారు. కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్‌కు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ఎఫ్‌ఏ రాజేశ్వరి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఐ మహేందర్ ఆధ్వర్యంలో తనిఖీలు

కాసిపేట, నవంబర్ 25 : కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చొప్పరిపల్లి సమీపంలోని పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మందమర్రి సీఐ మహేందర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రత్యేక పోలీస్ బలగాలతో సీఐ మహేందర్ వాహనాలను, వాహనాల్లో ఉన్న సామగ్రిని పరిశీలించారు. ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సీఐ మహేందర్ రెడ్డి సూచించారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

తాండూర్, నవంబర్ 25 : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శనివారం తాండూర్ మండల కేంద్రం ఐబీలో విద్యాభారతి హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. పాఠశాల నుంచి ఐబీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓటు హక్కు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఐబీ చౌరాస్తాలో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యా భారతి హైస్కూల్ కరస్పాండెంట్ సురభి శరత్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం మనది అన్నారు. 18 సంవత్సరాలు పూర్తి అయి ఓటు నమోదు చేసుకున్న యువత, ఓటర్లు తప్పనిసరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.